COMMUNIST PARTY OF INDIA (MARXIST)
ANDHRA PRADESH COMMITTEE
H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం :

విజయవాడ,
తేదీ : 15 జూన్, 2018.

# కొల్లేరు సమస్యను సమగ్రంగా పరిష్కరించాలి

కొల్లేరు సరస్సు ఐదవ కాంటూరు నుండి మూడవ కాంటూరు వరకు మధ్యనున్న 20000 ఎకరాల్లో రైతుల జిరాయితీ, డీ ఫారం పట్టాదారులకు రక్షణ కల్పిస్తూ నిర్ణయం చేసినట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు. అయితే దీనిపై గతంలో ప్రభుత్వం జారీ చేసిన జివో నెం. 175ను సవరించకుండా అలాగే కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ అనుమతి కూడా అవసరం. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం స్పష్టత ఇవ్వాల్సి ఉంది. ఇందుకు అనుగుణంగా 125 జి.వోలో సవరణలు చేసి జి.వో.ను జారీ చేయాలి. 2007 ఆపరేషన్ కొల్లేరులో కొట్టివేసిన వీటి తాలూకా భూములను పునరుద్దరించాలి. సరస్సును మూడవ కాంటూరుకు కుదించడం ద్వారా 40 –45 వేల ఎకరాల్లో సరస్సును అభివృద్ధి చేయవచ్చు. మిగులు భూమిని పేదలకు పంపిణీ చేయాలి. కొల్లేరులో ఉన్న నిరుపేదలైన దళితులు, బి.సి.లు, ఇతర పేదలకు పంపిణీ చేయాలి. ఆపరేషన్ కొల్లేరు ద్వారా నష్టపోయిన సొసైటీలు డీ.ఫారం పట్టాదార్లు జిరాయితీ రైతులకు నష్టపరిహారాన్ని చెల్లించాలి. శ్రీరామకృష్ణయ్య, మిత్ర కమిటీ సూచించిన విధంగా కొల్లేరు ముంపు సమస్య పరిష్కారానికి ఛానెలైజేషన్ చేపట్టాలి. ముంపునీరు సముద్రంలోకి పోయే విధంగా ఉప్పుటేరును వెడల్పు చేయాలి. వరద నీరు సముద్రంలోకి పోయే విధంగా ఉప్పునీరు కొల్లేరుకు ఎగదన్నకుండా వెంకిలేటర్ నిర్మించాలి. పరిశ్రమల కాలుష్యాన్ని కొల్లేరులోకి రాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలి. ఉపాధి కోల్పోయిన మత్స్య కారులకు ఉపాధి చూపించి వలసలు లేకుండా చూడాలి. కొల్లేరు ప్రజల, రైతుల హక్కులను కాపాడాలి. ఎన్నికల్లో బిజెపి టిడిపి వాగ్దానం చేసినట్లుగా కొల్లేరును 5వ కాంటూరు నుండి మూడవ కాంటూరుకు కుదిస్తూ వెంటనే జివో జారీ చేయాలి. సొసైటీలు డీఫారం పట్టాదార్లు జిరాయితీ రైతుల భూములను కాపాడాలి.

(పెనుమల్లి మధు)
రాష్ట్ర కార్యదర్శి